అందుబాటులోకి ఎఫ్‌సీఐ గోదాం

మెదక్‌లో సీడబ్ల్యూసీ గోదాంను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్, అక్టోబర్ 14(నమస్తే తెలంగాణ): జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బియ్యం అందజేసేందుకు సీడబ్ల్యూసీ ఎఫ్‌సీఐ గోదాంను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మెదక్‌లో సీడబ్ల్యూసీ గోదాంను జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మిల్లర్లు ఎఫ్‌సీఐకు బియ్యం అందజేయడం, ప్రతిసారి వారి నుంచి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ఈ సమస్య నుంచి బయటపడేందుకు జిల్లాలో సీడబ్ల్యూసీ గోదాం నిర్మించుకుని, ప్రారంభించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్‌రెడ్డి, జిల్లా మేనేజర్ హరికృష్ణ, ఎఫ్‌సీఐ అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

జిల్లా సంక్షేమ అధికారిగా హైమావతి

కలెక్టర్‌ను కలిసిన హైమావతి

మెదక్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): జిల్లా సంక్షేమ అధికారిగా నియమితులైన జె.హైమావతి, కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా తొర్రూరు సీడీపీవోగా అరేండ్లు పనిచేసిన ఆమె ఉద్యోగోన్నతితో జిల్లా సంక్షేమ అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ ఉద్యోగోన్నతి బాధ్యతను పెంచిందన్నారు. సంక్షేమ శాఖను అభివృద్ధి పథంలో నడిచేలా ప్రణాళికాబద్ధంగా అధికారుల సమన్వయంతో పనిచేస్తామన్నారు. జిల్లా సంక్షేమ అధికారిగా పనిచేసిన బ్రహ్మాజీ విధుల నుంచి రిలీవై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ వెళ్లారు.

ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి

విద్యాశాఖ ఏడీ విజయకు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 14: ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా విద్యాశాఖ ఏడీ విజయకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ సబ్జెక్టు టీచర్ లేని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో డీఎస్సీ-2024 ఉపాధ్యాయులను మొదటి ప్రాధాన్యతగా భర్తీ చేయాలన్నారు. సింగిల్ స్కూల్‌లో ట్రాన్స్‌ఫర్ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేస్తూ ఆ పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని కోరారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా మంజూరైన పోస్టు ఆధారంగా ఉపాధ్యాయ పోస్టులను నింపాలన్నారు. సాంకేతిక కారణాలతో అవకాశం కొల్పోయిన అభ్యర్థుల సమస్య పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, నర్సింలు, సంగమేశ్వర్, సంతోష్, విక్రాంత్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నిజాంపేట, అక్టోబర్ 14: చల్మెడలోని ఉన్నత పాఠశాలలో 2005-06లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, కన్యాలాల్, భూపాల్, తిరుపతి, శంకర్, పృథ్వీధర్‌రావు, రామచంద్రం, వేణుగోపాల్, సత్యం పాల్గొన్నారు.

కప్పేసిన పొగమంచు

పొలాలను కప్పేసిన పొగమంచు

చిన్నశంకరంపేట,అక్టోబర్14: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఉదయం పొగమంచు కప్పేసింది. ఉదయం 7గంటల వరకు పొగమంచు కప్పేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. వాహనదారులు లైట్లు వేసుకుని వెళ్లారు.

ప్రత్యంగరి దేవీకి కాలభైరవ హోమం

హోమం చేస్తున్న ముత్యంరెడ్డి దంపతులు ఇన్‌సెట్‌లో అమ్మవారు

రామాయంపేట, అక్టోబర్ 14: ప్రత్యంగరి దేవీకి కాలభైరవ హోమాన్ని రామాయంపేటలోని బాలాజీ గార్డెన్‌లో దేవీ ఉపాసకుడు బ్రహ్మశ్రీ కొరిడే సుధీర్‌శర్మ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పూజలో మాజీ సర్పంచ్ చప్పెట ముత్యంరెడ్డి ముత్యంరెడ్డి, లక్ష్మి దంపతులు, హైదరాబాద్ ఏఎస్సీ నంద్యాల నర్సింహ్మారెడ్డి, సుప్రభాతరావు, అమరసేనారెడ్డి, లింగంగౌడ్, రమేశ్‌రెడ్డి, అశోక్, దామోదర్ పాల్గొన్నారు.

మనుమరాలితో దహన సంస్కారాలు

చిన్నశంకరంపేట,అక్టోబర్14: చిన్నశంకరంపేటకు చెందిన లక్ష్మి అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. భర్త ఎల్లయ్య 20 ఏండ్ల క్రితం మృతిచెందాడు. కుమారుడు పరమేశ్ జూన్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శంకరమ్మ తన ముగ్గురి కూతుర్లు, అత్త లక్ష్మితో కలిసి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. లక్ష్మి మృతి చెందడంతో కుటుంబంలో మగదిక్కు లేకపోవడంతో మనుమరాలు నిఖిత దహన సంస్కారాలు నిర్వహించింది.

దీప్తి విద్యాలయం వ్యవస్థాపకుడు కృపావరం మృతి

చేగుంట, అక్టోబర్14: దీప్తి విద్యాలయం వ్యవస్థాపకుడు కృపావరం అనారోగ్యంతో మృతి చెందాడు. కృపావరం మృతిపై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సంతాపం తెలిపారు. మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ముదాం శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వెంకటలక్ష్మి, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పరంజ్యోతి, డీసీసీబీ జిల్లా మాజీ డైరెక్టర్ వెంకటేశం సంతాపం తెలిపారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షల వెల్లువ



శివ్వంపేట/నర్సాపూర్: హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దేవేందర్‌రెడ్డి, చంద్రాగౌడ్, మన్సూర్

హరీశ్‌రావుకు పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మెదక్ బీఆర్ఎస్ నేతలు



మెదక్ మున్సిపాలిటీ: బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి



రామాయంపేట: పద్మాదేవేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ మండల నాయకులు

పద్మారెడ్డికి మిఠాయిలు తినిపిస్తున్న నాయకురాళ్లు

నర్సాపూర్/మెదక్ మున్సిపాలిటీ/శివ్వంపేట/రామాయంపేట, అక్టోబర్14: రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు దసరా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. హైదరాబాద్‌లోని కోకాపేటలో సోమవారం దసరా పండుగను పురస్కరించుకుని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మన్సూర్ కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు మామిళ్ల ఆంజనేయులు, కృష్ణారెడ్డి, ఆర్‌కె శ్రీనివాస్, జయరాజ్, కిశోర్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, కండెల సాయిలు, ఏనుగుల రాజు శుభాకాంక్షలు తెలిపారు.

సందడిగా బీఆర్ఎస్ కార్యాలయం

దసరా పండుగ సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం సందడిగా మారింది. జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నాయకుడు దేవేందర్‌రెడ్డిని కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రామాయంపేట మండల నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్ సాగర్, సత్యనారాయణ, యాదగిరి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ధరణి దరఖాస్తులకు పరిష్కారానికి చర్యలు

మెదక్, అక్టోబర్ 14(నమస్తే తెలంగాణ): పెండింగ్‌లో ఉన్న ధరణి అర్జీలను స్పెషల్ డ్రైవ్‌లో పరిష్కరించడానికి రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమైందని కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. సోమవారం ధరణి పెండింగ్ నివేదికలపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణిపై ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, మిగిలిన దరఖాస్తులను పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

నేడు డీఎస్సీ అభ్యర్థులకు కౌన్సెలింగ్

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 14: జిల్లాలో డీఎస్సీ-2024కు ఎంపికైన అన్ని కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు స్కూల్ అలాట్‌మెంట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు డీఈవో రాధాకిషన్ తెలిపారు. ఈనెల 15న కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ఉదయం 10 గంటల నుంచి కౌన్సెలింగ్ ఉంటుందని ప్రకటనలో తెలిపారు. నియామక ఉత్తర్వులు పొందిన అభ్యర్థులు స్వయంగా హాజరు కావాలని పేర్కొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో మధుసూదన్‌రావు

వెల్దుర్తి, అక్టోబర్ 14: ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ఎస్‌జీటీ ఉపాధ్యాయ సంఘం తరపున మాధవరావును బరిలో నిలపనున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం సోమవారం ప్రకటనలో తెలిపారు.

అనాథ చిన్నారులకు ఆర్థిక సాయం

రామాయంపేట, అక్టోబర్ 14: పట్టణంలోని పదో వార్డులోని అనాథ చిన్నారులు ప్రవళిక, ప్రవీణ్‌కు డాక్టర్ మోహన్‌నాయక్ రూ.5వేల నగదు, నెలరోజులకు సరపడా నిత్యావసరాలను అందజేశారు.

వరి పంటను పరిశీలించిన వ్యవసాయాధికారి

చిన్నశంకరంపేట, అక్టోబర్ 14: అగ్రహారానికి చెందిన రైతు కొమురయ్య తన ఎకరం న్నర పొలంలో వరి సాగు చేస్తున్నాడు. పంటకు దోమకాటు సోకడంతో వరికి నిప్పుపెట్టాడు. సోమవారం స్పందించిన ఏవో లక్ష్మీప్రవీణ్ పంటను పరిశీలించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కౌడిపల్లి, అక్టోబర్ 14: నేడు కౌడిపల్లి, చిలిపిచెడు, కొల్చారం మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ కోటేశ్వరరావు, లైన్‌మెన్ శివ తెలిపారు. కౌడిపల్లిలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. రైతులు, విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

రామాయంపేట, అక్టోబర్ 14: రామాయంపేట జాతీయ రహదారిపై వేర్వేరు ఘటనల్లో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. ఆదివారం రాత్రి జాతీయ రహదారిపై కేసీఆర్ కాలనీ వద్ద బైక్, కారును ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వారిని 108 అంబులెన్సులో రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెదక్ బైపాస్ బ్రిడ్జి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. వారినీ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రామాయంపేట పోలీసులు విచారణ చేపడుతున్నారు.

డీఎస్సీ విజేతలకు సన్మానం

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 14: మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న రవీందర్, మహమ్మద్ సమీని సోమవారం ప్రిన్సిపాల్ హుస్సేన్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

అర్జీదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

- **కలెక్టర్ రాహుల్‌రాజ్**
- **అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి**
- **ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి**

మెదక్ అర్బన్, అక్టోబర్ 14: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సమస్యలతో కూడిన 35 దరఖాస్తులు, రైతు, రుణ మాఫీ-2, భూ సమస్యలు 15, పింఛన్లు 01, 2బీహెచ్‌కె 1, ఇతర సమస్యలు 16 ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు.

రామాయంపేటలో..

రామాయంపేట, అక్టోబర్ 14: సమస్యల పరిష్కారానికి ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రజినీకుమారి అన్నారు. ఎలాంటి సమస్యలున్నా ప్రజావాణిలో అర్జీలు పెట్టుకోవాలన్నారు. సోమవారం ప్రజావాణిలో 10 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సభ్యులు

కౌడిపల్లిలో దాబాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నర్సాపూర్, అక్టోబర్ 14: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ టీవీఎసీజేఏసీ సభ్యులు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. టీవీఏసీజేఏసీ మెదక్ జిల్లా చైర్మన్ బీఎన్ స్వామి మాట్లాడుతూ లో 19,556 మంది కార్మికులు ఉన్నారని, వారికి కన్వర్షన్ ఇవ్వాలన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించి, విద్యుత్ శాఖ మంత్రితో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా చైర్మన్ రాములునాయక్, కో-చైర్మన్ నాగరాజు, కన్వీనర్ దుర్గేశ్, జాయింట్ సెక్రటరీ సురేశ్, అడ్వయిజర్ మహేందర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ జిన్నా నాగరాజు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

దాబాను ప్రారంభించిన ఎమ్మెల్యే

కౌడిపల్లి, అక్టోబర్ 14: ధర్మసాగర్ గేటు వద్ద దావత్ రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. రెస్టారెంట్ ప్రోప్రైటర్ రవీందర్ ఉపాసన, మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండ

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇన్సూరెన్స్ చెక్కులు అందజేస్తున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్‌రూరల్, అక్టోబర్14: కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మెదక్ మండలం రాజ్‌పల్లికి చెందిన మార్గం యాదగిరి ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. హవేళీఘనపూర్ మండలం శమ్నాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బుస్సా సత్తయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇద్దరికీ పార్టీ సభ్యత్వం ఉండడంతో ప్రమాదబీమా ద్వారా మంజూరైన రూ.2 లక్షల చొప్పున ఇద్దరికి రూ.4 లక్షల విలువ గల ఇన్సూరెన్స్ చెక్కులను వారి కుటుంబసభ్యులకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి, హవేళీఘనపూర్, మెదక్ మండలాల పార్టీ అధ్యక్షులు అంజాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు, నాయకులు కిష్టయ్య, రాజు, శ్రీనివాస్ ఉన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రామాయంపేట, అక్టోబర్ 14: రామాయంపేట మండలం శివ్వాయపల్లి గ్రామానికి చెందిన అమ్మోల్ల పోచయ్య(70) అనారోగ్యంతో మృతి చెందాడు. పోచయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరామర్శించారు. మృతుడి కుమారుడు రమేశ్‌కు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆర్.వెంకటాపూర్ గ్రామానికి వెళ్లి మూడు రోజుల క్రితం మృతిచెందిన డీలర్ నరేందర్ కుటుంబీకులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట సుతారిపల్లి, శివ్వాయపల్లి మాజీ సర్పంచ్‌లు రాగి సంధ్య, మల్లేశం, సుభాష్ రాథోడ్, యువ నాయకుడు రాగి ఉమామహేశ్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చేగుంట,అక్టోబర్14: బీ కొండపూర్ గ్రామానికి చెందిన పొటల్ లచ్చవ్వ మృతి చెందింది. వారిని బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి పరామర్శించి రూ.5వేల నగదును అందజేశారు.

గంజాయి మొక్కల ధ్వంసం

స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కలతో నిందితుడు

వెల్దుర్తి, అక్టోబర్ 14: శెట్‌పల్లితండా సమీపంలోని పొలంలో గంజాయి మొక్కలు పెంచుతున్నాడన్న సమాచారంతో రామాయిపేట ఎక్సైజ్ సీఐ రాణి ఆధ్వర్యంలో సోమవారం దాడులు చేశారు. సీఐ రాణి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎలబోయిన భూపాల్ తండా సమీపంలో ఉన్న వారి పొలంలో గంజాయి మొక్కలు పెంచి, విక్రయిస్తున్నాడన్న సమాచారంతో ఎస్సై విజయ్‌సిద్దార్థ్, సిబ్బందితో కలిసి దాడి చేశారు.పొలంలోని 12 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకుని, సంబంధిత రైతు భూపాల్‌ను పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. 12 మొక్కల్లో ఆరు సుమారు ఆరు ఫీట్ల ఎత్తు, మరో ఆరు మొక్కలు సుమారు మూడు ఫీట్ల ఎత్తు ఉన్నాయన్నారు. మొక్కలను స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి, రైతు భూపాల్‌ను వెల్దుర్తి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసి కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు.

చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

శివ్వంపేట, అక్టోబర్ 14: చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పిల్లుట్ల గ్రామానికి చెందిన లెంకల మల్లికార్జున్ (42) ఈ నెల 12న మధ్యాహ్నం మద్యం మత్తులో భార్యతో గొడవపడి గ్రామంలోని పెద్దచెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

16న ద్విచక్ర వాహనాల వేలం

నర్సాపూర్, అక్టోబర్ 14: గంజాయి రవాణా, ఆబ్కారీ నేరాల్లో సీజ్ చేసిన మూడు ద్విచక్ర వాహనాలను ఈ నెల 16న బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ పద్మ పేర్కొన్నారు. నర్సాపూర్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఈ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా నిర్ణయించిన ధరావత్తుగా చెల్లించి ఎంట్రీ పాసు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

పాముకాటుతో మహిళ మృతి

గేడి జ్యోతి (ఫైల్)

శివ్వంపేట, అక్టోబర్ 14: పాముకాటుతో మహిళ మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దంతాన్‌పల్లి గ్రామానికి చెందిన గేడి జ్యోతి (28) ఈ నెల 13న సాయంత్రం గేదెలకు గడ్డి వేస్తుండగా ఆమె ఎడమ చేతికి నాగుపాము కాటేసింది. వెంటనే కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు తెలిపారు. మృతురాలి భర్త గేడి తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తహసీల్ కార్యాలయంలో తాచుపాము

చిన్నశంకరంపేట, అక్టోబర్14: చిన్నశంకరంపేటలోని తహసీల్ కార్యాలయంలో సోమవారం ఉదయం నల్లతాచు కనిపించింది. రెండు రోజులు సెలవులు రావడం, కార్యాలయం వెనకాలే పొలాలు ఉండడంతో తాచుపాము కార్యాలయంలోకి వచ్చి ఉంటుందని, సిబ్బంది గమనించి తహసీల్దార్ మన్నన్ దృష్టికి తీసుకెళ్లగా కార్మికులతో పిచ్చి మొక్కలను తొలిగించారు.

దాబాలో దొంగతనం

నిజాంపేట, అక్టోబర్14: దాబాలో చోరీ చేసిన ఘటన చల్మెడ కమాన్ వద్ద సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చల్మెడకు చెందిన స్వామి చల్మెడ కమాన్ వద్ద ఉన్న తన దాబాలో ఈ నెల 12న దసరా పండుగకు వచ్చి పూజ చేసి ఇంటికి వెళ్లిపోయాడు. సోమవారం ఉదయం దాబాకు వచ్చి చూడగా వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. దాబాలో చోరీ జరిగినట్లు గుర్తించిన స్వామి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రూ.10 వేలు ఎత్తుకెళ్లారని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

కౌడిపల్లి, అక్టోబర్ 14: మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 15 నుంచి నవంబర్ 14వ తేదీ వరకు పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వనున్నట్లు పశువైద్యాధికారి రాజు ప్రకటనలో తెలిపారు. పశుపోషకులు తమ పశువులకు ఉచితంగా అందించే ఈ టీకాలను తప్పకుండా ఇప్పించాలని సూచించారు.

పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

చేగుంట, అక్టోబర్14: మండలంలోని చిట్టోజిపల్లి గ్రామంలో 266/1 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిలో 4వందల ఎకరాలు విస్తీర్ణంలో సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా లు ఇప్పించాలని రైతులు కోరారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని, చేగుంట తహసీల్దార్‌ను సీఐటీయూ జిల్లా మహిళా కార్యదర్శి బాలమణి ఆధ్వర్యంలో సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. వారిలో నరేశ్, స్వామి, మల్లయ్య ఉన్నారు.

ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

అమ్మవారి లడ్డూను అందజేస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట/రామాయంపేట/చిలిపిచెడ్, అక్టోబర్ 14: దుర్గామాత అనుగ్రహంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండలంలో బీ కొండపూర్ బీఆర్ఎస్ జిల్ల నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, వివేకనంద యూత్, నార్సింగి మండల కేంద్రంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన దుర్గామాత నిమజ్జన ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. చిలిపిచెడ్ మండలంలోని అజ్జమర్రి, ఫైజాబాద్, ఆయా గ్రామాల్లో దుర్గామాత నిమజ్జనాన్ని కనుల పండువగా నిర్వహించారు. రామాయంపేటతో పాటు మండలంలోని డీ.ధర్మారం, కోనా